క్లుప్తంగా

యోగాతో మానసిక ప్రశాంతత



యోగాసనాలు వేస్తున్న సిబ్బంది

పులివెందుల టౌన్ : యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని యోగా గురువు వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో యోగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా గురువు వెంకటరామిరెడ్డి సిబ్బందికి యోగాసనాలు చేయిస్తూ యోగావల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు.

పాడి రైతులకు దాణా పంపిణీ



పశువుల దాణా రైతులకు పంపిణీ చేస్తున్న అధికారులు

కొండాపురం: మండల పరిధిలోని ఓబన్నపేట, కె.సుగుమంచిపల్లె పాడి రైతులకు రాష్ట్ర పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సబ్సిడీతో పశువుల దాణా పంపిణీ చేసినట్లు కొండాపురం పశువైద్యుడు రాజశేఖర్‌రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పాడి రైతులు ఆర్థికంగా మెరుగుపడేందుకు 50 శాతం సబ్సిడీతో పశువుల దాణా 700 క్వింటాళ్లు పంపిణీ చేశామన్నారు. పశువుల దాణాబస్తా ధర రూ.1110 అయితే 50శాతం సబ్సిడి పోను రైతుకు బస్తా రూ. 555 ధర ప్రకారం దాణా పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పి. నాగేశ్వర్‌రెడ్డి రైతులు పాల్గొన్నారు.

రేషన్ పంపిణీ సజావుగా జరగాలి

సింహాద్రిపురం : రేషన్ బియ్యం పంపిణీ సజావుగా నిర్వహించాలని, ఎక్కడా అక్రమాలకు తావులేకుండా చూడాలని తహసీల్దార్ సాయినాథరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌గా సాయినాథ్ రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఈయన ప్రొద్దుటూరులో డిప్యూటీ తహసీల్దార్ పనిచేస్తూ ప్రమోషన్‌పై సింహాద్రిపురం తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన వీఆర్‌ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రేషన్ షాపుల వద్ద వీఆర్‌ఓలు వ్యవహరించాల్సిన విధానంపై సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డీటీ హరిబాబు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వ వైభవం తెస్తాం



ఎద్దుల జనార్దన్‌రెడ్డి

వేముల : వైఎస్సార్‌సీపీకి పూర్వ వైభవం తెస్తామని ఆ పార్టీ రాష్ట్ర ఐటీ వింగ్ ఉపాధ్యక్షుడు ఎద్దుల జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన వేములలో మాట్లాడుతూ తనను వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఐటీ ఉపాధ్యక్షుడిగా నియమించిన మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె.వెంకట బయపురెడ్డి, మండల పరిశీలకుడు లింగాల రామలింగారెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని స్పష్టం చేశారు.

ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపిక



విరుపాక్షి ప్రభాకర్

వేంపల్లె : ఇడుపులపాయలోని ఒంగోలు ట్రిపుల్ ఐటీలో పనిచేస్తున్న డాక్టర్ విరూపాక్షి ప్రభాకర్‌కు ఉత్తమ అధ్యాపకుడిగా ఎంపికైనట్లు డైరెక్టర్ ఏపీఎస్ కుమారస్వామి గుప్తా పేర్కొన్నారు. 8 ఏళ్ల నుంచి కెమిస్ట్రీ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న ఈయనకు ఈనెల 25వ తేదీన హైదరాబాద్‌లోని వరల్డ్ చారిటీ వెల్ఫేర్ ఫౌండేషన్ బెస్ట్ టీచర్ అవార్డు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ అవార్డుకు ఎంపిక కావడంపట్ల ట్రిపుల్ ఐటీ డైరెక్టర్‌తోపాటు పరిపాలన అధికారి రవికుమార్, కెమిస్ట్రీ విభాగ అధ్యాపక బృందం, అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

స్మశాన వాటికను అభివృద్ధి చేయండి



స్మశాన వాటికలో మోటారు బిగించకుండా వదిలివేసిన బోరు

చింతకొమ్మదిన్నె : మండల పరిధిలో నుంచి కడప నగరానికి చేరిన విశ్వనాథపురం గ్రామానికి సంబంధించిన హిందూ స్మశాన వాటికలో వసతులు కల్పించాలని స్థానికులు శివానందరెడ్డి, రామయ్య, వెంకటసుబ్బయ్య కోరారు. బోరు వేశారు కానీ మోటారు బిగించలేదని తెలిపారు. ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యాయని, అయినా పనులు ప్రారంభించలేదన్నారు. కార్పొరేషన్ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళదాం



జమ్మలమడుగు: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు



వీరపునాయునిపల్లె: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నరేన్ రామాంజులరెడ్డి



పులివెందుల టౌన్ : పోస్టర్లు ఆవిష్కరిస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు

- మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి
- 'వెన్నుపోటు దినం' జయప్రదం చేద్దాం
- వైఎస్సార్‌సీపీ నాయకుల పిలుపు

జమ్మలమడుగు: ఎన్నికల సమయంలో ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళదామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఎర్రగుంట్ల పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం మండలాలకు చెందిన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఏడాది పాలనను నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నాయకులు, కార్యకర్తలు జయప్రదం చేయాలని కోరారు.

పోస్టర్లు ఆవిష్కరణ

చక్రాయపేట:కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించినందుకు నిరసనగా బుధవారం పులివెందులలో జరుగబోయే వెన్నుపోటు దినం ర్యాలీని విజయవంతం చేయాలని చక్రాయపేట జెడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి కోరారు. సోమవారం మండలంలోని మహదేవపల్లెలో ఆయన స్వగృహం వద్ద మండల జేఏసీ కన్వీనర్ రామాంజులరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఉపాధ్యక్షులు రాంబాబు, సభాపతినాయుడు, సర్పంచులు ఊరిమిండి శ్రీనివాసులు, గంగయ్య, శీను, పురుషోత్తం నాయక్, ఎంపీటీసీ మోహన్ రెడ్డి, నేతలు జనార్దనరెడ్డిలతో కలిసి వెన్నుపోటు దినోత్సవ ర్యాలీ పోస్టర్లను విడుదల చేశారు. రాజబాబు, మోహన్, నారాయణ పాల్గొన్నారు.

వేముల : కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం చేపడుతున్న వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం వేముల బస్టాప్ వద్ద వెన్నుపోటు దినం కార్యక్రమ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకట నారాయణ, రాఘవరెడ్డి, రామసుబ్బారెడ్డి, వెంకట శివారెడ్డి, గంగిరెడ్డి, మదర్సావల్లి, చలపతి, డీసీసీ మాజీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, కో–ఆప్షన్ సభ్యులు మండి మాపీరా, వైఎస్సార్‌సీపీ దివ్యాంగుల నియోజకవర్గ అధ్యక్షుడు భాస్కర్, నాయకులు గంగులయ్య, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

అసమర్థ పాలన

తొండూరు : కూటమి ప్రభుత్వ అసమర్థ పాలనను వ్యతిరేకిస్తూ బుధవారం పులివెందులలో చేపట్టబోయే వెన్నుపోటు దినం నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఇనగలూరు బస్టాఫ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద వెన్నుపోటు దినం నిరసన కార్యక్రమ పోస్టర్లను విడుదల చేశారు. పార్టీ మండల పరిశీలకుడు బండి రామమునిరెడ్డి, మాజీ డైరెక్టర్ శివశంకర్‌రెడ్డి, తాలుకా కార్యదర్శి దశరథరామిరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ రజనికాంత్‌రెడ్డి, కో–ఆప్షన్ మెంబర్ ప్రకాష్‌రావు, సర్పంచ్‌లు వెంకట్రామిరెడ్డి, రామసుబ్బారెడ్డి, గోపాల్, గురుమోహన్‌రెడ్డి, బాలగంగిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామాంజులరెడ్డి, గంగిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, బంగారు మునెయ్య, లక్ష్మిరెడ్డి, రమేష్, షఫి పాల్గొన్నారు.

చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య

కమలాపురం/వీరపునాయునిపల్లె: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వెన్నుపోటు పొడవడం వెన్నతో పెట్టిన విద్య అని కమలాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త నరేన్ రామాంజులరెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వెనుపోటు దినోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆయన విడుదల చేశారు. వెన్నుపోటు దినోత్సవం సందర్భంగా ఈ నెల 4వ తేదీన కమలాపురం నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని కోరారు. మండల కన్వీనర్ రఘునాథరెడ్డి, సీనియర్ నాయకుడు రాజుపాలెం వెంకటరామిరెడ్డి మరియు పాయసంపల్లె శేఖర్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, గోపాల్‌రెడ్డి, గంగిరెడ్డి, శ్రీనివాసుల్‌రెడ్డి, రాఘవ యాదవ్, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కమలాపురంలో జరిగిన కార్యక్రమంలో హార్టికల్చర్ మాజీ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్‌రెడ్డి, డీసీఎంఎస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్ రెడ్డి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గంగాధర్ రెడ్డి, చెన్న కేశవరెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఆర్‌వీఎస్ఆర్, దేవదానం, జిలానీ బాషా, జెట్టి నగేష్, మర్రి సుబ్బన్న, సరోజ, నారాయణరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామలక్ష్మీరెడ్డి, మల్లికార్జున రెడ్డి, మైసూరారెడ్డి, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం : మండల కేంద్రమైన సింహాద్రిపురంలోని బస్టాండు ఆవరణంలో ఈనెల 4వ తేదీన వెన్నుపోటు దినం ర్యాలీకి సంబంధించి పోస్టర్లను సోమవారం వైఎస్సార్‌సీపీ నాయకులు వి.రామ్మోహన్‌రెడ్డి, బీఎన్ బ్రహ్మానందరెడ్డి, సి.కిశోర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, చెన్నకేశవరెడ్డి విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సి.భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, జయచంద్రారెడ్డి, శివారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఎ.భాస్కర్‌రెడ్డి, వాసుదేవారెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు ఎం.ఎ.బషీర్, హాజివలి, బిలాల్, గౌస్ పాల్గొన్నారు.

జయప్రదం చేయండి

లింగాల : బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నిర్వహించనున్న వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ బాబురెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని బస్టాండు సమీపంలో వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరించారు. నియోజకవర్గ రైతు విభాగ కన్వీనర్ సారెడ్డి చంద్రశేఖరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు మల్లికార్జునరెడ్డి, శ్రీనివాసరెడ్డి, మల్లికేశవరెడ్డి, నిరంజన్ రెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, లింగాల సింగిల్ విండో అధ్యక్షుడు ఎ.వి.శ్రీనివాసరెడ్డి, లింగాల జూలు, వెంగల్‌రెడ్డి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

పులివెందుల టౌన్ : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు అమలులో విఫలమైందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి వైఫల్యాలను వ్యతిరేకిస్తూ బుధవారం వెన్నుపోటు దినం ర్యాలీని నిర్వహిస్తున్నామని, ఈ ర్యాలీని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని స్థానిక తన నివాస ప్రాంగణంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి వెన్నుపోటు దినం ర్యాలీ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఇచ్చిన హామిలను నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు కోడి రమణ, లక్ష్మీప్రసన్న, భార్గవి, కాంతమ్మ, సలీమా, సుజాత, రాజేశ్వరి, జేసీఎస్ ఇన్‌ఛార్జి చంద్రమౌళి, ఆలయాల చైర్మన్లు సుధీకర్‌రెడ్డి, నాగేంద్ర ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు అంబకపల్లె నారాయణస్వామి, మల్లికార్జున, కడియాల లక్ష్మీనారాయణ, తోటంశెట్టి హరి, బీసీ సెల్ అధ్యక్షుడు చెన్నూరు కార్తీక్, ఆదినారాయణ రెడ్డి, సోపాల వీరా, సుంకర రవికుమార్, విజయ్‌కుమార్, ప్రేమ్‌రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నవీన్, నాగరాజు, అరుణ్, ఈశ్వర్, బాబు, సలీం, శ్రీరాములు పాల్గొన్నారు.



లింగాల : వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



వేంపల్లె : వెన్నుపోటు దినం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మోసం చేయడమే చంద్రబాబు నైజం

వేంపల్లె : అమలు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి చేజిక్కిన తర్వాత వాటిని వదిలేసి ప్రజలను మోసం చేయడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నైజమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మునీర్ బాషా పేర్కొన్నారు. సోమవారం స్థానిక గండి రోడ్డులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఈనెల 4వ తేదీన బుధవారం పులివెందుల పట్టణంలో చేపట్టనున్న వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను వైఎస్సార్‌సీపీ నేతలతో కలసి వారు ఆవిష్కరించారు. షాదీఖానా కమిటీ మాజీ చైర్మన్ బిఎస్ షేక్షావలి, జిల్లా కార్యవర్గ సభ్యులు కటిక. చంద్రశేఖర్, మాజీ డైరెక్టర్ సల్మా, ఎంపీటీసీలు బ్రహ్మయ్య, హబీవుల్లా, భారతి, మణి గోపాల్ రెడ్డి, సర్పంచ్ మునేష్, వైయస్ఆర్ సీపీ నాయకులు రవి, రామచంద్రారెడ్డి, బండల సుకూర్, రమేష్ బాబు, జయ రాములు, ఆదినారాయణ, శ్రీకాంత్ రెడ్డి, ఉమర్, రాహుల్, కమతం రాజా, ముత్యాల ఆంజనేయులు, గణేష్, షామీర్, మరక ఆంజనేయులు పాల్గొన్నారు.

హామీలను విస్మరించిన కూటమి

చింతకొమ్మదిన్నె : కూటమి ప్రభుత్వం హామీలను విస్మరించిందని వైఎస్సార్‌సీపీ కమలాపురం నియోజకవర్గం కార్యదర్శి గుత్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ కమలాపురం నియోజకవర్గం ఇన్‌చార్జి నరేన్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో కమలాపురంలో జూన్ 4వ తేదీన చేపడుతున్న వెన్నుపోటు దినం నిరసన ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



చక్రాయపేటలో..



వేములలో..



తొండూరులో..



సింహాద్రిపురంలో..

ఖరీఫ్ సాగుకు సన్నద్ధం



పొలంలో దుక్కులు దున్నుతున్న రైతు

పులివెందుల రూరల్ : తొలకరి వర్షాలు పడటంతో రైతులు ఖరీఫ్ సాగుకు సన్నద్ధమవుతున్నారు. వాతావరణం కూడా అనుకూలించడంతో ఖరీఫ్‌లో పంటలు సాగు చేసేందుకు రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. గత వారం రోజుల నుంచి తొలకరి వర్షాలు పడటంతో రైతులు పొలం గట్లపైనే పనులు చేస్తున్నారు. ఖరీఫ్‌లో వేరుశనగ సాగు చేసేందుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. అయితే గతేడాది వేరుశనగ సాగుకు ఖర్చులు తడిసి మోపడవ్వడంతోపాటు వాతావరణం అనుకూలించక అదును దాటి వర్షాలు పడటం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఏరువాక పౌర్ణమిలోపు దుక్కులు పూర్తి చేసుకుంటే తర్వాత నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల పదును వర్షాలు పడితే పంటలు సాగు చేసుకోవచ్చునని రైతులు చెబుతున్నారు. ఈ నెల చివరి నాటికి రుతు పవనాలు కేరళ తాకనున్నట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. అన్నదాతలు కోటి ఆశలతో కొత్త సాగుకు ఉపక్రమిస్తున్నారు.

మలేరియా నివారణపై అవగాహన



మలేరియాపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్దయ్య

వేముల : మండలంలోని వేల్పుల గ్రామంలో సోమవారం మలేరియా మాసోత్సవాల్లో భాగంగా మలేరియా వ్యాధి నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ సిద్దయ్య ఆయన మాట్లాడుతూ ప్రజలకు దోమకాటు వల్ల కలిగే వ్యాధులు, మలేరియా, డెంగీ వ్యాధులకు ప్రజలకు వివరించామన్నారు. దోమలను అరికట్టే విధానాన్ని వివరించడంతోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి నిల్వలను తొలగించడం, దోమ తెరలు వాడటంపై అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమేష్, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

కమలాపురం: కమలాపురం వైఎస్సార్ సీపీ ట్రెజరర్ సుధా కొండారెడ్డిని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి పరామర్శించారు. కొండారెడ్డి కంటి ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న నరేన్ రామాంజులరెడ్డి కొండారెడ్డి నివాసానికి చేరుకుని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. తాను అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

సంక్షేమం, అభివృద్ధిని విస్మరించిన 'కూటమి'

నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి



కమలాపురం: రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, సంక్షేమం, అభివృద్ధి గాలికొదిలేసారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి నరేన్ రామాంజులరెడ్డి ధ్వజమెత్తారు. సోమవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడి తప్పిందని, సంక్షేమ పథకాల ఊసే లేదని ఎద్దేవాచేశారు. మరో 10 రోజుల్లో స్కూళ్లు తెరుస్తారని, తల్లికి వందనం ఎంత మందికి ఇస్తారో? జాబితా కూడా సిద్ధం చేయలేదన్నారు. రాష్ట్రంలో నైరుతి ప్రవేశించిందని, ఇంత వరకు అన్నదాత సుఖీభవ అడ్రస్సే లేదని పేర్కొన్నారు.

తిరోగమనంలో జీఎస్టీ

ఏపీలో జీఎస్టీ ఆదాయం తిరోగమనంలో ఉందని రామాంజులరెడ్డి తెలిపారు. దేశవ్యాప్తంగా 13.66 శాతం జీఎస్టీ వసూళ్లు పెరిగితే ఏపీలో మాత్రం 3 శాతం తగ్గిందన్నారు. జగనన్న ప్రజల ఖాతాల్లో నేరుగా రూ. 25లక్షల కోట్లు జమ చేశారని గుర్తు చేశారు. కరోనా సమయంలో కూడా ఏ ఒక్క పథకం ఆపలేదన్నారు. కానీ కూటమి ఏడాది పాలనలో తాము ఏమీ చేశామో కూడా మహానాడులో టీడీపీ నాయకులు చెప్పుకోలేక పోయారని, కేవలం చంద్రబాబు, లోకేష్‌లను పొగడ్తలతో ముంచెత్తడమే సరిపోయిందని విమర్శించారు. హామీలు నెరవేర్చలేని చంద్రబాబు ఏవేవో సాకులు చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారని మండిపడ్డారు.

సర్వర్ డౌన్.. అందని రేషన్..!



వేంపల్లెలో రేషన్ షాపు వద్ద క్యూలైన్‌లో నిలబడిన కార్డుదారులు

వేంపల్లె : మండలంలో రేషన్ పంపిణీ అస్తవ్యస్తంగా మారింది. సర్వర్ సక్రమంగా పనిచేయకపోవడంతో గంటల తరబడి రేషన్ షాపుల వద్ద కార్డుదారులు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు రేషన్ షాపుల లబ్ధిదారులు ఎండను సైతం కూడా లెక్కచేయకుండా క్యూలైన్‌లో నిలబడ్డారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వాహనాల ద్వారా రేషన్ బియ్యాన్ని ఇంటింటికి అందిస్తూ ఉండేది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వాహనాల ద్వారా ఎండీయూ ఆపరేటర్ల నుంచి పంపిణీ చేస్తున్నా వాటిని రద్దుచేసి రేషన్ షాపుల వద్దనే కార్డు లబ్ధిదారులు రేషన్ బియ్యాన్ని తీసుకెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో కార్డు లబ్ధిదారులు రేషన్ షాపుల వద్ద పడిగాపులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేద, మధ్య తరగతి ప్రజలు తమ కూలీ పనులను కూడా వదులుకుని ఇంటి దగ్గర ఉండి రేషన్ షాపుల వద్ద రేషన్‌ను తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. అయితే రేషన్ షాపుల వద్ద ఒకరోజు సర్వర్ బిజీగా ఉండడం, మరో రోజు సర్వర్ పనిచేయకపోవడం ఇలాంటివి జరుగుతున్నాయి. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఇంటి వద్దకు రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేవారని, అప్పుడే బాగుండేదని కార్డు లబ్ధిదారులు చెబుతున్నారు.

ముద్దనూరు: చౌకదుకాణాల వద్ద ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. ఇంటి వద్దకే రేషన్ సరుకులను చేర్చుతున్న మొబైల్ వాహనాల రద్దు చేయడంతో రేషన్ కార్డు దారులు చౌకదుకాణాల వద్ద పడిగాపులు కాలయాల్సివస్తోంది. సోమవారం సాయంత్రం ముద్దనూరు మండల కేంద్రంలో చౌకదుకాణాల సర్వర్‌లు పూర్తిగా పనిచేయలేదు. దీంతో రేషన్‌కోసం వచ్చిన వారు దుకాణాల వద్ద నిరీక్షించి వెనుదిరిగారు.



ముద్దనూరు: రేషన్ కోసం పడిగాపులు కాస్తున్న కార్డుదారులు

నిందితులను శిక్షించాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్: సొంత అల్లుడిని కుటుంబ సభ్యులతో కలసి కాళ్ల చేతులను తాళ్లతో కట్టేసి అతి కిరాతకంగా నరికి చంపిన హంతకులను కఠినంగా శిక్షించాలని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం నగరంలోని వైఎస్ఆర్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలల నుంచి చాంద్ బాషా దంపతుల మధ్య కుటుంబంలో కలహాలు ఉండేవని, ఈ విషయమై పోలీస్ స్టేషన్లోనూ, పెద్దమనుషుల తోనూ పంచాయతీలో జరుగుతున్న నేపథ్యంలో కువైట్ నుంచి వచ్చిన వారి మామ ఆ ప్రాంత విందులో ఉన్న చాంద్ బాషాను నడిరోడ్డుపై కొట్టుకుంటూ దారుణంగా హత్య చేయడం ఎంతో విచారకరమన్నారు. నిందితులను పోలీసులు వెంటనే అరెస్టు చేయాలని కోరారు.

ప్రారంభమైన జేవీవీ ప్రచారం

కడప కల్చరల్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ద్వారకనగర్‌లోని సంస్థ కార్యాలయంలో సభ్యత్వ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యాలయంలో సంస్థ జిల్లా అధ్యక్షులు సమీర్‌బాషా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కడప పట్టణ కార్యదర్శి ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని సూచించారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి



పులివెందుల టౌన్ : ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందిస్తున్న సీపీఐ నాయకులు



కమలాపురం: డీటీ అహల్యకు వినతి పత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

పులివెందుల టౌన్ : అర్హులైన పేదలందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం, ఏరియా కార్యదర్శి వెంకట్రాములు కోరారు. సోమవారం పట్టణంలోని స్థానిక మినీ సెక్రటేరియట్‌లోని ఆర్డీఓ కార్యాలయంలో ఉన్న ఆర్డీఓ చిన్నయ్యకు వారు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేదలకు పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3సెంట్లు ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు, టిడ్కో ఇళ్లు పంపిణీ, సూపర్ సిక్స్ పథకాల అమలు సత్వరమే చేపట్టాలన్నారు. ఎన్నికల హామీలను నెరవేర్చాలన్నారు.

కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఈశ్వరయ్య, విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

కమలాపురం: ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని సీపీఐ ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్, మండల కార్యదర్శి నాగేశ్వర రావు కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట పేదలకు ఇంటి స్థలాలు, భూములు ఇవ్వాలని నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డీటీ అహల్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన పేద గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వారికి 2 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లోని ప్రజలకు 3 సెంట్లు స్థలాలు ఇస్తామని చెప్పిన హామీని సీఎం అమలు చేయాలన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో రెండో దశ పోరాటం చేస్తున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన వెంకన్న పవిత్రోత్సవాలు



ప్రత్యేక అలంకరణలో ఉత్సవమూర్తులు

వేంపల్లె : స్థానిక కడప రోడ్డులో వెలసిన వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ సంప్రోక్షణ సహిత కుంభాభిషేకం, స్వామివారి పవిత్రోత్సవాలు అంకురార్పణతో ఘనంగా ప్రారంభమయ్యాయని ఆలయ ఈఓ విశ్వనాథ రెడ్డి తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఆలయ అర్చకులు అచ్యుత నారాయణాచార్యుల నేతృత్వంలో ఒంటిమిట్టకు చెందిన అర్చకులు వీణా మనోజ్ కుమార్, మోహనాచార్యులు, ప్రశాంత్, సత్యనారాయణాచార్యులు, శ్రీనివాస్ రాఘవన్, గురుచరణ్‌లు వేద మంత్రోచ్చారణతో భగవత విజ్ఞాపనం, విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ, పుణ్యాహవచనం, రక్షాబంధనం, మృత్సంగ్రహణం, అంకురార్పణ, సోకుంభ ఆవాహనం, అంకురార్పణ హోమం నిర్వహించారు. ఈ ఉత్సవాలు వేంపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి రాచినేని వేణుగోపాల్‌ల ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ తెలిపారు. మంగళవారం సాయంత్రం వేంపల్లె పట్టణ పురవీధుల్లో మంగళవాయిద్యాలతో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.